నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# వికారాబాద్

గురువారం 14 డిసెంబర్ 2023
THURSDAY, DECEMBER 14, 2023
VIKARABAD
పేజీలు : 8
PAGES



## 100 ఎకరాల్లో అర్బన్ పార్కులు

**వికారాబాద్ జిల్లాలో ఐదు చోట్ల ఏర్పాటుకు నిర్ణయం**

**అంతారం, అప్పాయిపల్లి, జాఫర్‌పల్లి, అనంతగిరి, బొంరాసుపేట్‌లలో ఏర్పాటుకు ప్రతిపాదనలు**

**ప్రభుత్వం నుంచి అనుమతులు రాగానే పనుల ప్రారంభం**

**ఇప్పటికే గొట్లపల్లి అంతారం ఫారెస్ట్‌లో పార్కు ఏర్పాటుకు గ్రీన్‌సిగ్నల్**

7

**వికారాబాద్ జిల్లాకు** మరింత హరితసిరి రాబోతున్నది. జిల్లాలో అర్బన్ పార్కుల ఏర్పాటుకు వేగంగా అడుగులు పడుతున్నాయి. కొడంగల్, తాండూరు, వికారాబాద్, పరిగి నియోజకవర్గాల్లో మొత్తం 50 పార్కులను ఏర్పాటు చేసేందుకుగాను జిల్లా యంత్రాంగం నిర్ణయించింది. తాండూరు మండలం గొట్లపల్లి-అంతారం రిజర్వ్ ఫారెస్ట్‌లో ఏర్పాటుకు ఇప్పటికే అనుమతులు మంజూరుకాగా పనులు జరుగుతున్నాయి. కొడంగల్ నియోజకవర్గంలోని అప్పాయిపల్లి అటవీ ప్రాంతం, బొంరాసుపేట్ అటవీ ప్రాంతం, పరిగి నియోజకవర్గంలోని జాఫర్‌పల్లి ఫారెస్ట్, వికారాబాద్‌లోని అనంతగిరి అటవీ ప్రాంతంలో అర్బన్ పార్కుల ఏర్పాటుకుగాను ప్రభుత్వం నుంచి అనుమతులు రావాల్సి ఉన్నది. వీటికి గ్రీన్ సిగ్నల్ రాగానే పనులు ప్రారంభించేందుకు జిల్లా అటవీ శాఖ అధికారులు చర్యలు తీసుకోనున్నారు. ప్రతి అర్బన్ పార్కును 100-120 ఎకరాల్లో రూ.కోటిన్నర నిధులతో ఏర్పాటు చేయనున్నారు. పార్కులో వాకింగ్ ట్రాక్, వాచ్ టవర్, తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్ల వంటి వసతులతోపాటు చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయనున్నారు.

-వికారాబాద్, డిసెంబర్ 13 (నమస్తే తెలంగాణ)





8

**ఆయిల్‌పామ్ సాగుతో మస్తు లాభాలు**

- రంగారెడ్డి జిల్లాలో విస్తరిస్తున్న ఆయిల్ పామ్ సాగు
- ఈ ఏడాది 5వేల ఎకరాల్లో సాగు చేయడమే లక్ష్యం
- ఇప్పటికే 75 ఎకరాల్లో సాగవుతున్న తోటలు..
- మంజూరు దశలో మరో 250 ఎకరాలు..
- సబ్సిడీపై డ్రిప్.. ఉచితంగా మొక్కల పంపిణీ
- ఒక ఎకరంలో రైతు నికర ఆదాయం రూ.1.20లక్షలు

## ఒక్కసారి పెట్టుబడితో 30 ఏండ్లు రాబడి

**ఆయిల్ పామ్ సాగుతో మంచి లాభాలు** వస్తుండడంతో రంగారెడ్డి జిల్లా రైతాంగం ఆ దిశగా ఆసక్తి చూపుతున్నది. సంప్రదాయ పంటలకు స్వస్తి పలికి, అధిక రాబడిని తెచ్చే పంటలు పండించడంపై దృష్టి సారిస్తున్నారు. ఆయిల్‌పామ్ సాగు కోసం ఒక్కసారి పెట్టుబడి పెట్టి.. కేవలం మూడేండ్లు శ్రమిస్తే.. 30 ఏండ్లపాటు ఆదాయం వచ్చే అవకాశం ఉండడంతో ఉద్యానవన శాఖ సైతం రైతులను ప్రోత్సహిస్తున్నది. జిల్లాలో ఈ ఏడాది 5వేల ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగును చేపట్టాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇప్పటి వరకు 75 ఎకరాల్లో తోటలు సాగవుతుండగా, మరో 250 ఎకరాల్లో త్వరలో సాగు మొదలుకానున్నది. ఆసక్తిగల రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరించి క్షేత్రస్థాయి సర్వే అనంతరం మంజూరు చేస్తున్నారు. మొక్కలను ఉచితంగా అందజేయడంతోపాటు రాయితీపై డ్రిప్‌లు కూడా అందించి తోటల సాగుకు జిల్లా రైతాంగం ముందుకొచ్చేలా అవగాహన కల్పిస్తున్నారు. 2023-24 సంవత్సరంలో జిల్లా పరిధిలో 5వేల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగును చేపట్టాలని కార్యాచరణను రూపొందించారు. ఆయిల్ పామ్ విస్తరణ, నర్సరీల నిర్వహణ, గెలల ప్రాసెసింగ్ బాధ్యతలను వాల్యూ ఆయిల్ పామ్ కంపెనీ చూసుకోనుంది. రైతులకు ఉచితంగా మొక్కలను పంపిణీ చేయడంతోపాటు, పండించిన పంటలను సైతం ఈ సంస్థనే కొనుగోలు చేసి ప్రాసెసింగ్‌కు పంపనున్నది.ప్రస్తుతం మార్కెట్‌లో క్వింటాల్ ఆయిల్ పామ్ కాయలకు టన్నుకు రూ.15వేల నుంచి రూ.20 వేల వరకు ధర ఉంది. ఈ లెక్కన ఖర్చులు పోను ఎకరాకు రూ.1.20లక్షల ఆదాయం వస్తుందని అధికారులు చెబుతున్నారు.

-రంగారెడ్డి, డిసెంబర్ 13(నమస్తే తెలంగాణ)

## ఆశాజనకంగా వేరుశనగ సాగు



*వికారాబాద్ జిల్లాలో 13444 ఎకరాల్లో సాగు చేస్తున్న రైతులు*

*అత్యధికంగా కొడంగల్ నియోజకవర్గం బొంరాస్‌పేటలో పల్లి పంటలు..*

*చీడపీడల నివారణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలంటున్న అధికారులు*

7

